## నామినేషన్ పత్రాలకు పూజలు



తుమ్మలపల్లి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చండూరు : మునుగోడు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలువాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు గురువారం మండలంలోని తుమ్మలపల్లి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, పార్టీ యువజన విభాగం మండలాధ్యక్షుడు ఉజ్జిని అనిల్‌రావు, నాయకులు ఎత్తపు మధుసూదన్‌రావు, అన్నపర్తి శేఖర్, బరిగల లింగయ్య, కురపాటి సుదర్శన్, డోలె నర్సాజీ, కురుపాటి లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ఆందోళ్ మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



దండు మల్కాపురంలోని ఆందోళ్‌మైసమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

చౌటుప్పల్, నవంబర్ 9 : ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేసేందుకు బయల్దేరుతూ మొదట మండలపరిధిలోని దండు మల్కాపురం ఆందోళ్‌మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. నామినేషన్ పత్రాలను అమ్మవారి వద్ద పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కార్యకర్తలతో మాట్లాడారు. కొద్ది సేపు కార్యకర్తలతో కలిసి డ్యాన్స్ చేసి వారిలో జోశ్ నింపారు. అనంతరం ర్యాలీగా చండూరుకు వెళ్లారు. చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం, మునుగోడు, చండూర్ మండలాల బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.

## కూసుకుంట్ల గెలువాలని 108 కొబ్బ రి కాయలు



ఆలయంలో కొబ్బరికాయలు కొడుతున్న సర్పంచ్ గుర్రం కొండల్

చౌటుప్పల్, నవంబర్ 9 : ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మరోమారు విజయం సాధించాలని కోరుతూ మండలంలోని ఎల్లంబావి గ్రామంలోని వినాయక ఆలయంలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 108 కొబ్బరికాయలు కొట్టి ముడుపులు కట్టారు. గ్రామ సర్పంచ్ గుర్రం కొండల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కంకల కృష్ణా, నాయకులు తాటి జానకిరాములు, డి.సైదులు, కప్ప భుజంగం, మేకల గోపాల కృష్ణా, చిలువేరు శ్రీనివాస్, రాపోలు సైదులు, కర్నాటి నారాయణ, పన్నాల శివారెడ్డి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

మర్రిగూడ : మండలంలోని శివన్నగూడెం గ్రామానికి చెందిన మల్లం కళమ్మ గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి రూ.10వేల ఆర్థిక సాయాన్ని పంపగా.. వాటిని ఎంపీటీసీ దాసరి మమతాగోపాల్ అందించారు. ఆమె వెంట ఉప సర్పంచ్ సంకబుడ్డి మమతానర్సింహ, నాయకులు వంగాల రవీందర్‌రెడ్డి, బొడ్డు రవియాదవ్, బండి యాదయ్య, జాల వెంకటేశ్, రమేశ్, పంగ లక్ష్మయ్య, దేప శిశుపాల్ రెడ్డి, పెద్దులు, ఆకారపు శ్రీనివాస్, సంజీవ, మహేందర్, యాదగిరి, సత్తయ్య, శంకరయ్య పాల్గొన్నారు.



నాంపల్లి నుంచి చండూరుకు ర్యాలీగా వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



మునుగోడు మండలం ఊకొండి గ్రామం నుంచి ర్యాలీగా వెళ్తున్న నాయకులు

# రాజగోపాల్‌రెడ్డిని చూసి ఊసరవెల్లి సిగ్గు పడుతుంది

కాంట్రాక్టుల కోసం మునుగోడు ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నడు

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా

మరింత అభివృద్ధికి మరోసారి అవకాశమివ్వండి

మునుగోడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



నామినేషన్ ర్యాలీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చండూరు, నవంబర్ 9 : కాంట్రాక్టుల కోసం మునుగోడు ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతూ ఊసరవెల్లి సిగ్గుపడేలా పూటకో పార్టీ మారుస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డితో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సూచించారు. మునుగోడు ఉప ఎన్నిక తర్వాత రూ.570 కోట్ల నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టానని, వాటిని కొనసాగించేందుకు తనకు మరోమారు గెలిపించాలని ప్రజలను కోరారు. అసెంబ్లీ ఎన్నికలకు మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థిగా గురువారం ఆయన నామినేషన్ దాఖలు చేశారు. అంతకు ముందు ఆందోల్ మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి చండూరు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలొచ్చినప్పుడల్లా.. కాంట్రాక్టర్లు వస్తుంటారు, పోతుంటారని... ప్రజలు ఒకసారి ఆలోచించాలని.. ఎవర్ని ఎన్నుకుంటే మనకు సేవ చేస్తారు.. మన ప్రాంతం అభివృద్ధి జరుగుతుందనే విషయాన్ని ఆలోచించి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. కారు గుర్తుకు ఓటేసి తనను మరోమారు ఆశీర్వదిస్తే ఐదు సంవత్సరాలు మీ సేవకుడిగా ఉంటూ.. ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తాను ప్రజల మనిషినని.. తనకు కాంట్రాక్టులు లేవని.. ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చినట్లు కూసుకుంట్ల చెప్పారు. ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకునే రోజులు పోయాయని, పాలేవో, నీళ్లేవో ప్రజలకు అర్థమైందన్నారు. అందుకే ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టం కట్టినట్లు చెప్పారు.

### ఫ్లోరోసిస్ రక్కసిని తరిమి కొట్టినం

2014లో తాను ఎమ్మెల్యేగా గెలిచాక అనేక నిధులు తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధికి పురుడు పోసుకున్నామని.. ఫ్లోరోసిస్ రక్కసిని తరిమికొట్టామని, త్వరలో చర్లగూడెం రిజర్వాయర్‌ను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని తెలంగాణ తల్లి సాక్షిగా ప్రమాణం చేసి చెబుతున్నానని పేర్కొన్నారు. సాగు నీరు ఇవ్వకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగనని.. అసలు ఎన్నికల్లో పోటే చేయనని చెప్పారు. ఉప ఎన్నిక తరువాత నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు అధిక నిధులు తీసుకొచ్చినప్పటికీ తక్కువ సమయం ఉండడంతో అన్ని పూర్తి చేయలేకపోయామని.. వాటిని పూర్తి చేయడానికి మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. రూ.30 కోట్లతో చండూరు మున్సిపాలిటీలో పనులు జరుగుతున్నాయని.. గ్రామాల్లో రూ. 72 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించినట్లు చెప్పారు.



సంస్థాన్‌నారాయణపురం : కార్యకర్తలతో కలిసి డ్యాన్స్ చేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి



చౌటుప్పల్ జాతీయరహదారిపై బీఆర్ఎస్ శ్రేణుల ర్యాలీ

### కాంట్రాక్టుల కోసమే రాజగోపాల్‌రెడ్డి ఆరాటం

అభివృద్ధి చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయని, పనులు ఆపేందుకు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. రాజగోపాల్‌రెడ్డి డబ్బు, మద్యం బలంతో ఎన్నికల్లో గెలువాలని చూస్తున్నాడని, గతంలో ఎంపీగా, ఎమ్మెల్సీగా ఉండి కూడా నిధులు తేలేదని.. చౌటుప్పల్‌లో డంపింగ్ యార్డు తెచ్చి పట్టణాన్ని కంపుగా మార్చాడని ఎద్దేవా చేశారు. కాంట్రాక్టుల కోసం మునుగోడు ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నాడని, రాజగోపాల్‌రెడ్డిని చూసి ఊసరవెల్లి సిగ్గుపడుతుందని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి ఇద్దరు కాంట్రాక్టర్లు ఓట్ల కోసం వస్తున్నారని.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఆయన వెంట మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్, కల్లు గీత కార్మిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళా వెంకన్న, జడ్పీటీసీలు కర్నాటి వెంకటేశం, పాశం సురేందర్‌రెడ్డి, వీరమళ్ల భానుమతి, ఎంపీపీలు పల్లె కళ్యాణి, కర్నాటి స్వామి యాదవ్, మొండు మోహన్‌రెడ్డి, మాజీ జడ్పీటీలు అన్నెపర్తి సంతోష్‌శేఖర్, పెద్దింటి బుచ్చిరెడ్డి, భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా కూసుకుంట్ల నామినేషన్

భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు

చండూరు : అసెంబ్లీ ఎన్నికలకు మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గురువారం చండూరు ఆర్ఓ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమంలో భాగస్వాములయ్యేందుకు నియోజకవర్గంలోని వివిధ మండలాల బీఆర్ఎస్ శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు. చౌటుప్పల్ నుంచి చండూరు వరకు బైక్ ర్యాలీగా వచ్చారు. మార్గమధ్యంలో నారాయణపురం వద్ద ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మునుగోడు మీదుగా చండూర్‌కు చేరుకున్న ఎమ్మెల్యే కూసుకుంట్లకు బీఆర్ఎస్ శ్రేణులు మండల కేంద్రంలో డప్పు చప్పుళ్లు, కోలాటాలతో, భారీగా పటాకులు కాల్చి ఘనంగా స్వాగతం పలికారు. జై తెలంగాణ... జై కేసీర్ నినాదాలతో చండూరు మారుమోగింది. వేలాది మంది కార్యకర్తలతో ర్యాలీగా ఆర్ఓఉ కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి రిటర్నింగ్ అధికారి దామోదర్‌రావుకు నామినేషన్ పత్రాలు అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు మునగాల నారాయణరావు, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, భూతరాజు దశరథ, యువజన విభాగం మండలాధ్యక్షుడు ఉజ్జిన అనిల్‌రావు, ఎత్తపు మధుసూదన్ రావు, పెండ్యాల గీత, కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, చిలుకూరి రాధికా శ్రీనివాస్, కొన్‌రెడ్డి యాదయ్య, నాయకులు నకిరేకంటి రామలింగం, మోగుదాల వెంకన్న, వెంకట్‌రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.



గట్టుప్పల్ : ఎమ్మెల్యే కూసుకుంట్ల నామినేషన్ కార్యక్రమానికి వెళ్తున్న కార్యకర్తల ర్యాలీని ప్రారంభిస్తున్న జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం



మర్రిగూడ : ఎమ్మెల్యే కూసుకుంట్ల నామినేషన్ కార్యక్రమానికి మర్రిగూడ నుంచి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు